రాగం : తాళం : గానం :
రచన : డా॥ సి. నారాయణరెడ్డి సంగీతం : కె. రామాచారి

## 75. మహిళా

ప ॥ మమతా నిర్మల వాహిని
మంగళ జీవన దాయినీ
ఓ మహిళా! నీ చరితం
రాగమహితం త్యాగభరితం ॥ ఓ మహిళా......! ॥

చ ॥ 1 సమస్త వేళల పురుషునికి సహచరివై ఉన్నావు
కలిమైనా కరువైనా కలిసి పంచుకొన్నావు
యుగయుగాల ఆరాధనలో జగతికి గుడిగా ఉన్నావు ॥ ఓ మహిళా......! ॥

చ ॥ 2 కళాజగతిలో శతకోటి దీపకళికలు వెలిగించి
విద్యావనిలో ఎన్నడూ మాయని వెన్నెల పలికించి
శక్తిలో అనురక్తిలో సమదర్శనివై ఉన్నావు ॥ ఓ మహిళా......! ॥